మూడు వారాల కథ...

# ఆడపిల్లలు

## - బమ్మిడి జగదీశ్వరరావు

**మేం** పోలీసులం!

మీరెప్పుడూ చూళ్ళేదా? కొద్ది మంది మా ఠాణాకొచ్చిన వాళ్ళు చూసే వుంటారు. భగవంతుడ్ని మొక్కినట్టు కళ్ళు మూసుకు భయపడితే ఠాణా కొచ్చినా చూళ్ళేరు. మేం మీ దగ్గరకొచ్చినా కనపడదు. ఎందుకంటే అది ఠాణాలో వుంటుంది. మా ఠాణా ముందు యస్సైగారి బోర్డు దిగువ ''మేం రక్షక భటులం - మీ సేవకులం...'' అని వుంటుంది.

**అ**ది... ఆ విషయం నిరూపించుకోవడానికి ఒక అపురూపమైన కేసొకటి మా ముందుకొచ్చింది. చాలా కేసులొస్తుంటాయి. అసలొక్కోసారి ఈ దరిద్రం ప్రజలకి ఎప్పుడూ తన్నుకోవడం, కొట్టుకోవడం, చావడం, మమ్మల్ని చంపడంతప్ప మరేమీ పని ఉన్నట్టు తోచదు. అంచేత ఆ కేసులూ, కథలూ, గాథలూ చెప్పుకుంటూ పోతే అవిపెరిగిపెరిగి రామాయణం, భారతాన్నికూడా బీటవుట్ చేస్తాయి.

అంత తీరకా, ఓపికా మీకున్నా - మాకు లేవు గనుక వాటి జోలికి పోకుండా మా డిపార్ట్‌మెంటు మీద నమ్మకం పెంచే ఈ కేసు గురించి చెప్పాల్సిందే... ఈ రాజ్యమూ మీ కుటుంబమూ వేరు కానేకాదని ఈ కేసు చెప్పక తప్పక చెపుతుంది!

ఒకానొక నాడు ఒక తండ్రిని వెంబడిస్తూ కూతురూ, కూతుర్ని వెంబడిస్తూ తండ్రి మా ఠాణాలో దూరిపోయారు. వాళ్ళు రావడం చూస్తే మరెక్కడా చోటులేక మా దగ్గర కొచ్చినట్టుంది.

''మా అమ్మాయిలని ఆ మహిళా సంఘం పేరుతో కిడ్నాప్ చేస్తున్నారు...' అంటూ కొంత అర్థమయీ అవకుండా అలసిపోతూ రిపోర్టిచ్చాడు.

ఎదురుగా అమ్మాయి నొకదాన్ని వుంచుకొని అమ్మాయిలు అంటాడేమిటి? ఎంతమందేమిటి? ఎలర్ట్ అయిపోబోయాం.

''నేనే ఆ అమ్మాయిని'' చెప్పిందా అమ్మాయి.

అలసిపోయి వున్నాడేమో ఆమె తండ్రి నోటంట మాటరాక తలూపాడు.

''నేను మేజర్ని...'' మళ్ళీ చెప్పిందా అమ్మాయి.

మేజర్నయితే కిడ్నాప్ చెయ్యకూడదా? అని అడుగుదామనుకున్నాం.

ఇంతలో - అతనొక కథ చెప్పాడు.

అతగాని కూతురొక కథ చెప్పింది.

ఆ రెండు కథలకు రెండు నెరేషన్లు చెప్పినా

### జరిగిన కథ

**న**వత ఈ కాలం అమ్మాయి. ఆడపిల్లకు పెళ్ళి చేసి పంపేస్తే భారంతీరిపోతుందని భావించే తల్లిదండ్రులకు వాళ్ళు చదువుకుంటేనే, బతుకు బాగుపడుతుందని చెపుతుంది. ట్యూషన్లు చెప్పి ఫీజులు కట్టుకొంటుంది. కరాటే నేర్చుకుని, అవే క్లాసులు తీసుకోవటం మొదలుపెడుతుంది. మహిళా సంఘంలో చేరి పని చేస్తూ ఉంటుంది. ఆమె తల్లి దండ్రులకు అర్థం కాదు. సంతలో పశువును బేరం చేసే పద్ధతిలో జరిగే పెళ్ళి చూపులు తనకు ఇష్టం లేదని, పైగా కట్నం తీసుకునే వాడిని పెళ్ళాడనని చెప్పేస్తుంది. ఇంట్లో వాళ్ళ అభిప్రాయాలు గౌరవించనప్పుడు నువ్వు ఈ ఇంట్లో వుండక్కర్లేదు అంటాడు ఆమెమావయ్య.

### మూడవ వారం...

రెండూ కలిపి ఒకే కథని గ్రహించి ముగింపు గురించి ఆలోచిస్తున్నాం. మేం చాలా మంది జీవితాలు ముగించాం, సారీ కథలు ముగించాం.

''మా అమ్మాయిని నాతో పంపండి సార్.. ప్లీజ్..''

''నేను మీతో రాను...''

''రాకపోతే తంతాను.... సారీ.... సర్... సార్ తంతారు...'' గౌరవంగానే బూచాడ్ని చూపించినట్టు భయపెడుతూ చూపించాడతడు.

''నేను మేజర్ని...''

''మేజరయినా, మైనరైనా నాకు కూతురే గదా సార్..'' మేమేదో పురుడుపోసి బొడ్డు కోసినట్టు అతగాడు మమ్మల్ని అడిగాడు.

''నేను స్వతంత్రంగా బతక దల్చుకున్నాను...'' అమ్మాయి తండ్రికే సమాధానమిచ్చిన ఆ విషయం మాకు చెప్పుకుంది.

''దేశానికే స్వతంత్రం రాలేదంటావు కదా, దేశానికి లేని స్వాతంత్ర్యం నీకు ఎందుకే'' అని మాకు అర్థం కావడానికి మా వైపు తిరిగి ''అవున్సార్... ఇది దేశానికి స్వాతంత్ర్యం రాలేదంటుంది. ఆగస్టు పదిహేను ద్రోహాన్ని చెప్పుకుపోతే అన్నమేసహించదు నాకు అంటుంది సార్...'' చెప్పబోతున్నాడు.

టోపీలూ, లాఠీలూ సర్దుకున్నాయి.

ఆ మాటకో, కమీషనర్ గారి రాకకో తెలీదు... మా వాళ్ళేం సర్దేరో... సర్ది పంపారో కాని వాళ్ళు వెళ్ళిపోయారు గాని మా యస్సైగారి మెదడ్లో ఆమె ఎగరేసిన ఆగస్టు పదిహేను నల్లజెండా రెపరెపలాడుతున్నట్టే వుంది. ఎప్పటికప్పుడు అడుగుతూనే ఉన్నారు.

ఓ నాడు అడక్కుండానే ఆనాటి తండ్రి - పేరు ధర్మరాజు ధర్మం జరపమని మా పోలీసు ఠాణాకొచ్చాడు అతని భార్యని వెంట పెట్టుకుని మరీ.

''మా ఇద్దరమ్మాయిల్నీ మహిళా సంఘం కిడ్నాప్ చేసింది సార్..'' అని చాలాసేపు కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు. చిరాకొచ్చినా కొద్దిగా ఆగేం. ఆ ఆడావిడా ఏడుస్తోంది మరి.

''అవాలే చెప్పాను కద్సార్... మీరు విన్నారు, కాని అది.. నా కూతురు విన్లేదు. ఇప్పుడు దాని చెల్లినీ తీసుకెళ్ళింది. ఇరవై రోజులుగా వెతుకుతున్నాం. ఎప్పుడూ ఆ మహిళా సంఘానికే వెళ్తుంది... వాళ్ళే ఏదో చేసుంటారు.. వాళ్ళ కేమయినా జరిగితే తట్టుకోలేం సార్...'' అతను ఆపాడు.

మిగిలింది అతగాని భార్యవంతయినట్టు ఆవిడ మాట్లాడింది. ''... ఎలాగైనా మా పిల్లల్ని మీరే రక్షించాలి... అయ్యా... నీ కాళ్ళు మొక్కుతాను. చేతులెత్తి దండవెడతాను. అయ్యా నా ఇద్దరు కూతుర్లనీ తెచ్చియ్యవా?..'' మా జేబులో వున్నట్టూ తీసిచ్చెయ్యమన్నట్టూ అడిగింది. మా ఎడ్డుకీ కోపమొచ్చి అదే మాటనేశాడు. ఆవిడ పల్లకయిపోయింది.



అతగాడు నత్తగుల్లలోంచి తలెత్తినట్టు నెమ్మదిగా అణకువగా తలెత్తి ఆ మహిళా సంఘం పేరు, అడ్రసు చెప్పాడు.

పిల్లలు అక్కడే ఉన్నట్టు ఆవిడ చెప్పింది.

మా యస్సై గారికి ఆ మహిళా సంఘం, దాని పనులూ తెలుసు. అంచేత వెంటనే ఏదో అర్థమయి పోయింది. ఆగస్టు పదిహేను నల్లజెండా మళ్ళీ ఎగి రింది.

యస్సై గారు సెల్యూట్ చెయ్యడానికి నిలబడి నట్టు గబుక్కున లేచి నిల్చున్నారు. మేమూ రెడీ స్టడీ గో' వా అన్నట్టు పీచేముడ్ వాయేమూడ్‌లా తిరిగి నిల్చున్నాం.

''పిల్లలు పోయారు..'' ఈ దఫా అన్నది మా యస్సై గారు.

''అవున్సార్ పిల్లలు పోయారు...'' మేం కోరస్ ఇవ్వబోయాం.

''అదికాదు పిల్లలు పాడైపోయారు...'' మళ్ళీ అన్నారు యస్సై గారు.

''కిడ్నాప్ సార్.. కిడ్నాప్ చేస్సారు...'' ధర్మరాజు కొంగలా జపిస్తున్నాడు. కూతుళ్ళని దోసిళ్ళలో పడేయ మన్నట్టు చేతులు చాస్తూ నిలబడి వుంది అతగాని భార్య.

''ఆగస్టు పదిహేనుకే కాదు ఇంకెప్పుడూ అన్నం సహించకుండా చేస్తాను... చూస్తుండండి...'' చెప్పా చెయ్యక యస్సై గారు ఏదో ఇంట్లో మరిచిపోయినట్టు గబగబా బయటకు అడుగులేశారు.

మేమూ ఫాలో అయిపోయాం.

మా వెంటే ధర్మరాజు ఫామిలీ కూడా!

నిజమే, ఆ మహిళా సంఘం ఆఫీసులో పోయిన అక్క చెల్లెళ్ళు దొరకలేదు. యస్సై గారు కమీషనర్ గార్ని తలచుకున్నారు. అవాళ ఆయన చూడలేదను కుంటే చెవుల్లో ఏదో పడినట్టుంది, ఆ తర్వాత ఏమిటి విషయమని అడిగారు. 'మోస్ట్ ఇంటరెస్టింగ్ కేసు' అన్నారు. అంచేతనే తనే ఇంటరెస్టుగా దర్యాప్తు చేయ దలిచారు యస్సైగారు.

''నవతా, అనితా మా మహిళా సంఘం సభ్యు లు...'' అక్కడున్న అమ్మాయిలు చెప్పారు.

ఎంతకాలం నుంచి? ఏమి చేస్తారు?... ఆ విష



## టబూ థీమా!

'**ఛీ**లో! మరో బ్యాచిలర్ పోయాడు (పై లోకానికి కాదండోయ్), ప్చ్!' అంది టబూ– తన ఫేవరేట్ క్రికెటర్‌కి పెళ్లయి పోయిందన్న మాట విని. కాకపోతే వేదాంత ధోరణిలోనో, దిగులుతోనో కాకుండా, కాస్త నవ్వుతూ అంది. మనదేశంలో తయారయ్యే అత్యుత్తమ చిత్రాలన్నిట్లో (పోదూ బడాయి! 'అత్యుత్తమం' ఏమిటి?) నటించాలనుంది నాకు. అది సాధ్య కాదని తెలుసులెండి' అని కోతలు పోతున్న టబూ – సగానికి సగం మంది సినిమా ఛాన్స్ ఇస్తామని ప్రకటించి తీరా వేరే వాళ్లని తన స్థానంలో బుక్ చేయడం పరిపాటై పోయింది అంది. 'నాకేం దిగులేదు లెండి. అలా వేరే వాళ్లకి ఛాన్స్‌లిచ్చే వాళ్లు తిరిగి తిరిగీ నా దగ్గరకి రావాల్సిందే! వేరేగతి లేదు' అంటోంది.

యాలన్నీ అడిగారు. ఆ అమ్మాయిలు తొణక్కుండా, బెణక్కుండా అలవాటైన ఖైదీల్లా టక్కుటక్కున సమాధానమిచ్చారు.

''ఆ అమ్మాయిలిద్దరూ ఎక్కడ?''

''ఏమో మాకు తెలీదు...''

''అదేమిటి మీ సభ్యులు మీకు తెలీదా?...''

''సభ్యులైనంత మాత్రాన వాళ్ళెక్కడికెళ్ళారో మేమెలా చెప్పగలం, ఎక్కడున్నారో మేమెలా చెప్పగలం...''

''అంత చెప్పకూడని పనులన్న మాట...'' యస్సై గారింకా ఏదడిగే వారో గాని సావిత్రమ్మ లేచి ముందుకొచ్చి ''ఇరవై రోజుల క్రితం దాకా ఇక్కడే వున్నారు...'' అంది.

''ఇప్పుడు లేరుగా?'' అమ్మాయి కత్తి అయితే ఆమె కంఠం కంచు.

''మీ సెక్రటరీని ఓసారి రమ్మనండి మా స్టేషన్‌కి...'' యస్సై బుద్ధిమంతుల్లా లేచి వెళ్ళిపోతుంటే ''అడగండి బాబూ అగ్గి తియ్యండి బాబూ ఈ లంజలే నా కూతుళ్ళని దాచేశారు...'' అని మొగుడూ పెళ్ళాలిద్దరూ ఒకే రాగమెత్తుకున్నారు.

ఆ తర్వాత ఆ మహిళా సంఘం సెక్రెటరీ ఒకావిడ, మరో అతను కలిసి ఠాణాకొచ్చారు. వచ్చి అమ్మాయిలిద్దరూ మేజర్లు వాళ్ళకి రక్షణ కల్పించండన్నారు తల్లిదండ్రులు.. కన్న తల్లిదండ్రులే వాళ్ళని హెరాస్ చెస్తున్నారని కంప్లైంటు ఇచ్చారు.

అప్పుడు డ్యూటీలో ఎవరున్నారో గాని మేం డ్యూటీలో వున్నా గుర్తులేదు.

ఆ మహిళా సంఘం సెక్రటరీని ఆవిడ తాలూకా మనిషిని మేం స్టేషన్లో పెట్టి కొట్టినట్టో, తిట్టినట్టో మీ అంతు చూస్తామన్నట్టో విలేకర్లు, రైటర్లే కదండీ పేపర్లో కథని సీరియల్ చేసి రాసి పారేశారు. ఆ విషయం కమిషనరు గారు ఖండిస్తున్నట్టూ రాస్సారు.

పేపర్లో వచ్చిన వార్తల్లో నిజమెంతో, అబద్ధమెంతో మీకు తెలీదు. మేం చెప్పినా మీరు నమ్మరు. అయినా మాకా విషయాలేవి గుర్తులేవు. గుర్తు లేకపోవడం కూడా ఓ మంచి గుర్తు.. మన నడవడికి.

మేం సెక్రటరీని వదిలిపెట్టాం... సారీ... వచ్చి వెళ్ళారంతే... కమిషనరు గారు పేపర్లో అదే విషయం ప్రకటించారు కూడా!

కిడ్నాప్ అమ్మాయిలిద్దరూ స్టేషనుకొచ్చారు.

ఏ కిడ్నాపూ జరగలేదన్నారు. జరిగితే మీ ముందు ఎలా ప్రత్యక్షమయ్యాం?' అని ప్రశ్నించారు. మేం స్వతంత్రంగా మా తలిదండ్రుల నుండి విడిపోయి బతుకుతామని అన్నారు. మేజర్లమని సర్టిఫికెట్లు చూపించారు.

మా రైటరు కేసు రాయక తప్పలేదు.

అదొక పబ్లిక్ ఇష్యూ అయిపోయింది గదా మరి, తేడాలొచ్చేయకుండా కేసు రాసుకున్నాం. వాళ్ళ అమ్మా నాన్నలిచ్చిన రిపోర్టు ప్రకారమదీ బుక్ చేసుకున్నాం.

గడువు తీరేలోపు కాంప్రమైజు చేసేద్దామని అనుకున్నాం.

బుద్ధిగా చెప్పాం వినలే...

మరొక కేసు మరో సందర్భమైతే మక్కలిరగ దన్నేద్దుం... కాని అప్పటికే మమ్మల్ని బేడ్ చేసేకుండా ఆ పిల్లల తల్లిదండ్రులు నిలబడ్డారు. ''మా పిల్లలు నక్సలైట్లయి పోయారన్చె''ప్పి వాళ్ళే భయపడ్డారు. మేమూ ప్రచారమిచ్చాం శాంతిభద్రతల్లో భాగంగానే.

ఒక్క దెబ్బకు రెండు పిట్టల వైద్యం మాది...

ఒకటి... ఈ దెబ్బతో జనంలో కలవకుండా ఒంటరయిపోతారా ఆడకూతుళ్ళు. చూసేరా, కరాటే స్కూల్ మూస్సారు, ఉన్న ఉద్యోగమూ పోయింది. ఆ పాపంలో మాకు భాగంలేదు. మొత్తానికి ఏ ఆధారమూ లేక ఆడపిల్లలిద్దరూ అమ్మా అయ్యల కాళ్ళ మీదపడి చెప్పినట్టు విని కట్టుకోమన్నోన్ని కట్టుకొని ఓ ఇంటి వారవుతారు. పెళ్ళి భోజనానికి మనమూ వెళ్ళొచ్చు. ఆ పుణ్యంలో భాగం మాకుంది.

లేదూ... రెండోది... వాళ్ళదదే దారయి రేపే తీవ్రవాద దళంలో చేరినా – ఆనాడే మేం గుర్తించాం అనొచ్చు. కాల్చి పారెయ్యొచ్చు. ఎప్పటి కార్యక్రమానికో ఇప్పుడే సాక్ష్యం రెడీ చేసేయొచ్చు. ప్లాట్‌ఫారమ్ వేసేయొచ్చు. శంకుస్థాపనయి పోయింది. ఇదంతా రేపటి విషయం.

ఇవాల్టికొస్తే...

పిల్లల్ని తల్లిదండ్రుల దగ్గరకు చేర్చిన ఘనత దక్కుతుంది.

ఆ కుటుంబం ఎంత దగ్గర అయ్యింది? స్వంత ఇంటికి వచ్చినట్టే ఠాణాకు నిర్భయంగా తల్లిదండ్రులు వచ్చిపోతున్నారు.

మనందరిదీ ఒకే కుటుంబం గదా... రేపు మీ పిల్లలవచ్చు కదా...

నమ్ముతున్నారా మేం మీ సేవకులం...

మాకూ కొన్ని గీతలున్నాయి. ఆ గీతలవతల కోర్టులని ఏడ్చి చచ్చాయి. అక్కడ లాయర్లుంటారు, అంతిమంగా చెప్పడానికి జడ్జీలుంటారు. మన కేసులోనూ వున్నారు. పదండి తీర్పు విందాం...

❀❀❀

'ఇది కోర్టు కాదు'

'... నిజమే నిజమే ఇది కోర్టు కాదు'

'నేను జడ్జీని కాను'

'... నిజమే నిజమే తమరు జడ్జీకాదు'

'మీరు నవతా అనితా కాదు'

'... నిజమే నిజమే మీరు నవతా అనితా కాదు'

'ఇదసలు కేసే కాదు'

'... నిజమే నిజమే ఇదసలు కేసే కాదు..'

– అన్నిటికి ... నేచెప్పిన మాటకి ప్రతిమాటకీ – తందాన తానేతందాన లాగ 'నిజమే.. నిజమే'నంటున్న ఖాకీ, నల్లబట్టలవి ఎవరివన్నా కొని తాళం వేస్తుంటే అలవాటుగానో, ఆవేశంగానో 'ఆర్డర్ ఆర్డర్' అని నాలుగు సార్లన్నాను. అరిచానా?!

మా బిల్ల బంట్రోతు కూడా అలవాటుగా 'సైలెన్స్' అంటూ కేకవేశాడు. టోపీలు తీసి గోక్కున్న వాళ్ళనీ – కోట్లు తియ్యకుండా గోక్కున్న వాళ్ళని చూసి ఈ వయసులో సిగ్గుపడ్డానని అనను గాని ఈ లోకానికొచ్చాను.

నా ముందు నిల్చున్న అమ్మాయిలిద్దర్నీ చూసి చెప్పాను.

''ఇది కోర్టుకాదు, మీ ఇల్లు. నేను జడ్జీని కాదు మీ మేడమ్‌ని... మీరెవరో నవతా అనితా కాదు, నా పిల్లలు. ఇదసలు కేసే కాదు... అంటే ఏమీ జరగలేదు...' అని చాలా ప్రశాంతంగా అన్నాను.

ఆ ప్రశాంతత పోలీసులలోనూ, లాయర్లలోనూ కాదు వాళ్ళ అమ్మానాన్నల్లోనూ బాగా కనిపించింది. నాకెందుకో గొప్ప నమ్మకం కలిగింది. ఆ ఇద్దరాడపిల్లల భవిష్యత్తు కాపాడగలననే అనిపించింది.

ఎటొచ్చీ ఆ పిల్లలే ప్రశాంతంగా ఉన్నట్టులేరు.

మా పోర్టికోలోని పచ్చగడ్డి కూడా ప్రశాంతంగా ఉన్నట్టు బుల్లి తలల కొనలెత్తి ఊగుతోంది. నేనా వాతావరణాన్ని కూడా గ్రహించాను. నేను చాలా స్మాల్ థింగ్స్‌ని కూడా అబ్జర్వు చేస్తాను.

ఆ అమ్మాయిలిద్దరూ ఏదో మాట్లాడబోయారు. నేనే అవకాశం తీసుకున్నాను.

''మా ఇంట్లోనే ఎందుకు పెట్టానీసిట్టింగ్? మీకు న్యాయం జరగాలని కాదు. అన్యాయం జరగకూడదని. మీరు ఆడపిల్లలు...''

ఇందులో కొత్త విషయం లేనందుకో ఎందుకో ఆ ముసిముసి నవ్వు నవ్వుతున్నాడో ఆ బిల్లబంట్రోతుని చూసి, క్షమించి సర్దుకున్నాను. వాడి అజ్ఞానాన్ని దిద్దుకుంటాడని ఆగిన చోటే మొదలుపెట్టాను.

''... ఆడపిల్లంటే... ఆడ-పిల్ల అని. అంటే ఆడ అక్కడి పిల్లని. దానర్థం ఇక్కడ పిల్లకాదని! ఇక్కడ పిల్లకాదు అంటే ఈ ఇంట్లో పుట్టినా, పెరిగినా మరో ఇంటికి వెళ్ళాల్సిందేనని... అంటే ఆడకు అక్కడకు(?) వెళ్ళాల్సిందేనని. అంచేతనే ఆడపిల్ల అన్నారు...''

నా అర్థ వివరణని విశ్లేషణని బాగా అందుకున్నట్టు అందరి ముఖాలు ఆసక్తితో వికసించాయి. కంటిన్యూ చేశాను.

''ఆడపిల్ల ఆడకు వెళ్ళాల్సిందే.. మరో ఇంటికి వెళ్ళాల్సిందే. ఇంకో అయ్య చేతిలో పెట్టాల్సిందే... అది కన్నవాళ్ళ బాధ్యత...'' నేచెప్తూంటే ''బాగా అన్నావమ్మా.. నీ కడుపు చల్లగుండ'' అంటూ ఆ ఆడపిల్లల తల్లి దండమెట్టింది.

''.. మీ అమ్మా నాన్న కూడా మిమ్మల్ని ఓ అయ్య చేతిలో పెట్టాలనుకున్నారు. పెళ్ళి చెయ్యాలనుకున్నారు.. అక్షింతలు వేయాలనుకున్నారు... అందులో తప్పేముంది? వాళ్ళు చేసిన నేరమేముంది? నేను మీ తల్లిలాంటి దాన్ని...'' చెప్తుంటే ఆ ఇద్దర అమ్మాయిల్లో చిన్నది అంది.

''పెళ్ళి చూపులు ఎంత ఘోరం?'' ఇంకా ఏమయినా ఆ అమ్మాయి చెప్పేదే కాని, ఏదో అడ్డుకున్నట్టు ఆగిపోయింది.

''అవన్నీ ఫార్మాలిటీస్.. జస్ట్‌ఫార్మాలిటీస్ అంతే.. మన సంప్రదాయమది... మన సంప్రదాయాల పట్ల మనకు గౌరవం వుండాలి... ప్రేమ వుండాలి... మీ వయసుకు మీరెంతో ఎంజాయి చెయ్యాలి...'' నవ్వుతూనే చెప్పాను.

## మూడు హిట్‌లు ఇచ్చా

అంజలా! ఏంటీమధ్య అసలు కనిపిస్తున్నట్టు లేవు? అంటే, ''భలేవారే! దక్షిణాదిన మూడు 'హిట్'లిచ్చా!'' అంది. తెలుగులో నటిస్తూనే ఉన్నా కదా! (తెలుగు రాదుకదా నీకు). మీకు తెలుసా? అసలిప్పుడే ఫారిన్‌లో నాగార్జునతో షూటింగ్ ముగించకొస్తున్నా! ఏదేమైనా బాలీవుడ్ బెస్ట్. ఎందుకంటే నాకు హిందీ తప్ప వేరేభాషలు రావు కదా! వాళ్లేం చేయమంటున్నారో నాకైతే అస్సలు అర్థం కాదు- అంటోంది అమ్మడు.



''కట్నం నేరం కదండీ...''

ఏ అమ్మాయన్నదో తలదించుకోవడం వల్ల మిస్సయ్యాను.

''అది కూడా సాంప్రదాయంలో భాగమేనమ్మా... చట్టపరంగా, శాసనపరంగా నయితే కట్నం ఓ సామాజిక నేరం కాదనను. కాని వ్యక్తిగతంగా అదొక ఆచారం... ఇచ్చి పుచ్చుకోవడం వల్ల పైపెచ్చు సంబంధాలు గట్టి పడతాయి...'' చెప్పాను. బోధపరిచాను.

నేను ఎంత ఘనంగా మా అమ్మాయిల పెళ్ళి జరిపానో, ఎంత కట్నం ఇచ్చానో అణాపైసల్తో సహా అకౌంటు చదివి వినిపించారు మా లాయర్లు. వారి జ్ఞాపక శక్తికి మెచ్చుకోకుండా వుండలేకపోయాను.

కాసేపు ఆ సంగతులూ, సమాచారాల్లో పడ్డాం. సీనియర్ లాయరు తన అమ్మాయికి ఈ మధ్యనే పెళ్ళి జరిపాడు కదా ఆ భోగట్టాలన్నీ వివరించాడు. కొత్తగా పెళ్ళి చేసుకున్న యస్సై తానెంత కట్నం తీసుకున్నదీ చెప్పాడు.

అందరూ వివాహ వ్యవస్థనీ అందులోని భారతీయతను పట్టుకున్నా ఆ ఆడపిల్లలిద్దరూ ఆ విషయం అందుకున్నట్టులేరు. వారి ముఖాల్లో నిరసన కనిపిస్తోంది. ఆ పిల్లల తల్లిదండ్రులు చాలా కొత్త కొత్త విషయాలూ, గొప్ప గొప్ప సంగతులూ వింటున్నట్టు ఆశ్చర్యపడుతూనే ఆనందాన్ని నవ్వుతూ పంచుకుంటున్నారు.

''అమ్మ నాన్నలకంటే ఆదర్శాలేం గొప్పవి కావు. ఆదర్శాలుండొచ్చు కాని ఆచరణలో అవన్నీ సాధ్యం కావు. కాలం కర్మం కలిసి రావాలంటారు పెద్దోళ్ళు. అందుకే మీ అమ్మా నాన్నలు చెప్పినట్టు విని పెళ్ళి చేసుకుని పిల్లల్ని కని హాయిగా మీ బతుకు మీరు బతకండి. అప్పటికీ మీ భావాలు ఇలాగే వుంటే మీ పిల్లలకి కట్నం తీసుకోకుండా పెళ్ళి చెయ్యండి...''

నా మాటకు కరతాళ ధ్వనులు మోగాయి.

ఆ పిల్లల చేతులూ చూపులూ కదల్లేదు.

అయినా ఆ పిల్లలు నా మాట వింటారనే అనుకున్నాను. అందుకే మరోసారి చెప్పాను. ''అమ్మల్లారా కట్నం మీరివ్వడం లేదు... మీరు పుచ్చుకోవడం లేదు. అదేదో పెద్ద వాళ్ళ వ్యవహారం...'' తెలివిగా అన్నాను. నా తెలివికి నాకే ఆశ్చర్యం వేసింది. ఈ పిల్లల బతుకులూ, ఈ భూమ్మీద మనుషుల బతుకులూ మోస్తున్న భూదేవిలా నాకు నేను లోలోపల గర్వంగా ఫీలయ్యాను. అది నా ఆత్మవిశ్వాసం.

ఆకాశం మబ్బేసింది. మా పోర్టికోలో చెట్టునీడకు పచ్చని పందరిలో కూర్చున్నట్టే వుంది.

అటువంటి పచ్చని పందరిలో భగ్గున నిప్పెట్టేసినట్టు-

''పదక్కా ఇదేదో పెద్ద వాళ్ళ వ్యవహారం...''

నెత్తి మీద పొగరు, తలమీద కళ్ళూ గలిగిన ఆ ఆడపిల్లలు చెప్పా చెయ్యక మమ్మల్నందర్నీ బహిష్కరించి వెళ్ళిపోతున్నట్టు వడివడిగా నడిచి పోతున్నారు. వాళ్ళ అడుగులకింద పచ్చగడ్డి భగ్గున కాలిపోయి నడిచిన దారంతా బంగారం కరిగించి పోతపోసినట్టుంది - ఆ మబ్బు విడిచిన ఎండకు.

''థర్డ్ బిచ్చెస్...'' నా తిట్టు నా నోరు దాటిపోయింది.

పోలీసులూ లాయర్లూ వాళ్ళ తల్లిదండ్రులూ అంతా ఒకటైపోయి ఇంచుమించు ఒకేలా బండ బూతులు తిడుతున్నారు. నేనాక్షణంలో ఆడదాన్నని గాని, జడ్జిననిగాని మరిచిపోయాను. అలా చేశారా స్కాండ్రల్స్.. ఏదైనా కేసులో దొరకాలి.. యావజ్జీవం వేసేద్దామనుకున్నాను.

ఆ ఆడ పిల్లలు వెనక్కి తిరిగి చూడకుండా ముందుకే పోతున్నారు.